నూతన వధూవరులకు ఎమ్మెల్సీ కవిత ఆశీర్వాదం

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో ఆదివారం జరిగిన గాయని వీణా వివాహానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

శిల్పారామంలో కూచిపూడి నృత్యప్రదర్శనలు

కూచిపూడి నృత్యంలో చిన్నారులు

రామంతాపూర్,ఫిబ్రవరి 2: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం కూచిపూడి కర్ణాటక గాత్ర కచేరీ నృత్యం ఆహూతులను ఆకట్టుకుంది.కల్పతరువు శిష్య బృందంచే గణేశ పంచరత్నం,అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కృతులు,నీరజాక్షికీర్తన, పూజా వైష్ణవి, మయూఖ,తులసి, జాస్మిత, రవిక, సుశాంత్ కీర్తనలు అలరించాయి గణేశకౌతం, పుష్పాంజలి,చక్కని తల్లికి, అష్టలక్ష్మి, గరుడ గమన, రాధేగోవింద, తరంగం, ఓంకారరూప,కళింగ నర్తన, ఈ కార్యక్రమంలో షణ్ముఖీ, పృథ్విక, శాన్వి, శర్మదా, అక్షర, సంజన, సాహితి, అనూష,హిమబిందు, హిమవర్షిత,మహిత,దర్శిని చార్వి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో అగ్నిప్రమాదం

ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రామంతాపూర్, ఫిబ్రవరి 2: ఉప్పల్ భగాయత్‌లోని శిల్పారామం వద్ద మూర్తి కంఫర్ట్ ప్రైవేట్ కంపెనీలో ఆదివారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. కంపెనీలో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురైనారు. స్థానికులు ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో సంఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.అగ్ని ప్రమాదం జరగడానికి కారణాలు తెలియాల్సి ఉంది.

పారిశుధ్యంపై పట్టింపు ఏదీ?

రోగాల బారిన ప్రజలు

నగరంలో పారిశుధ్యంపై పట్టింపులేకుండా పోయింది. ఉప్పల్ పరిధిలోని చిలుకానగర్ రహదారి పక్కనే చెత్త పేరుకుపోయింది. అయినా పారిశుధ్య సిబ్బంది కానీ, సంబంధిత అధికారుల కానీ అటువైపు కన్నెత్తికూడా చూడడం లేదు. దీంతో ఆ దారిగుండా వెళ్లే ప్రజలు ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. చెత్తను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పోచారం మాజీ చైర్మన్‌కు సన్మానం

పోచారం,ఫిబ్రవరి2: పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బి.కొండల్ రెడ్డికి మున్సిపాలిటీ పరిధిలోని సూర్య యూత్ సభ్యులు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదాద్రి పార్కులో యూత్ సమావేశం నిర్వహించి చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డ్యా నాయక్‌లను శాలువా కప్పి సన్మానించారు. .ఈ కార్యక్రమంలో బి.సత్తిరెడ్డి,భాస్కర్ గౌడ్,జితేందర్ నాయక్, సంతోష్,మురళి,రాఘవేందర్ రెడ్డి,విక్రమ్ గౌడ్,యూత్ సభ్యుల పాల్గొన్నారు.

అన్నోజిగూడలోని సూర్య యూత్ ఆధ్వర్యంలో చైర్మన్,వైస్ చైర్మన్‌కు సన్మానం

వైభవంగా మల్లన్న కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీత

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 2 : మల్కాజిగిరి శ్రీకృష్ణయాదవ్ సంఘం ఆధ్వర్యంలో అదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ మల్లన్న స్వామి ఆలయంలో మల్లన్న స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు బోనాల సమర్పణ గొలుసులు తెంపుట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రామిక్‌నగర్ అభివృద్ధికి కృషిచేస్తాం: ఎమ్మెల్యే

శ్రామిక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 2: శ్రామిక్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్‌లోని శ్రామిక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్చ్(కమాన్)ను ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉన్న 18పండల గజాల స్థలంలో రాళ్లు తొలగించి పార్కు, కమ్యూనిటీహాల్‌ను నిర్మిస్తామన్నారు. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తామన్నారు. ఎండాకాలంలో నీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అవసరమైన కాలనీలు, బస్తీలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగ్యనందరావు, అమీనుద్దిన్, సందీప్, మొహమ్మద్ గౌస్ భాయ్, అబ్దుల్ హమీద్, శ్రీనివాసరావు, హేమంత్‌కుమార్, అబ్దుల్ రహెమాన్, షేక్ రకీం, కొండయ్య, రాంరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలతో సిద్ధంగా ఉండాలి

కీసరలో వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కీసర, ఫిబ్రవరి 2: ఈనెల 7వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపును విజయవంతం చేసేందుకు మనమందరం లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలతో సిద్ధంగా ఉండాలని జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్‌వై అశోక్ పిలుపునిచ్చారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమ వాల్‌పోస్టర్లను కీసర ప్రధాన చౌరస్తాలో ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జగన్ మాదిగ, మండల అధ్యక్షులు కుమార్, నాయకులు గణేశ్ సుజాత, సంతోష్, శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీనివాస్, శ్యాంమాదిగ,కృష్ణ, మల్లేశ్, రవీందర్, ఆనంద్, శ్రీకాంత్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2: ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ప్రేమహస్తం ఫౌండేషన్ ప్రార్థన మందిరంలో నిర్వాహకులు దార్ల విజయ్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానిస్తున్న సభ్యులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అలనాటి ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కీసర, ఫిబ్రవరి 2: 1984-1985 సంవత్సరంలో కీసర ఉన్నత పాఠశాల పదో తరగతి మొదటి బ్యాచ్‌పూర్వ విద్యార్థులు, అలనాటి ఉపాధ్యాయులతో కలిసి పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు టి. భాస్కర్ స్వామి, మోహన్‌బాబు, ప్రతాప్‌రెడ్డిలను శాలువాతో ఘనంగా సత్కారించారు. అప్పటి మధుర స్మృతులను వారందరు నెమరువేసుకున్నారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్న నాయకులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 2 : చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్ నగర్ లో గల మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆదిత్య కోడి, ఉదయ్ గంజిల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో బీజేపీ జిల్లా నాయకులు గిరివర్ధన్ రెడ్డి, డాక్టర్ ఎస్.మల్లారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో సుమా రు 350 మందికి పైగా యువత పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొని సుమారు 100 మందికి పైగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీ, జల్దా లక్ష్మీనాథ్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె.కె.శేఖర్ యాదవ్, నాయకులు భరత్‌సింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజేశ్ చారి, జీడిమెట్ల అధ్యక్షుడు రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గరిగె శేఖర్ ముదిరాజ్, రాజా సదానందం, భాను చందర్, వర్మ, పులి బాల్ రామ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, ప్రేమ్, అబిద్, సాయికిరణ్, వినయ్ కుమార్, మధు, నర్సింహ, సత్యం తోడేటి, టిల్లు, యాదిలాల్, తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీనగర్‌లో వాలీబాల్ ప్రీమియర్ లీగ్

మాదాపూర్, ఫిబ్రవరి 2: మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ కాలనీలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్‌ను ఆదివారం నిర్వహించారు. ఇందులో మొత్తం 10 టీంలు పాల్గొనగా ప్రథమ విజేతగా కిష్టిపాటి రవీంద్రరెడ్డి ఎంవీపీఎల్ -2025 విజేతగా నిలిచాడు. ప్రీమియర్ లీగ్‌లో గెలుపొందిన విజేతలకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ విచ్చేసి విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన అనంతరం క్రీడాకారులను అభినందించారు. ఐదేండ్లుగా క్రీడా పోటీలను నిర్వహిస్తు న్నట్లు భూపాల్ రెడ్డి తెలిపారు. లక్ష్మణ్, రామకృష్ణ రాజు, గణపతి, ఉమా మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబీర్ చెరువు సుందరీకరణ

మియాపూర్, ఫిబ్రవరి 2 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఆదివారం కాలనీ వాసులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులోకి వ్యర్థపు నీరు చేరకుండా నిలువరించి దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు పరిసరాలను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామన్నారు. సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా ఇతర అంశాలన్నింటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

దుండిగల్,ఫిబ్రవరి2: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ సూచించారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ విలేజ్‌లో నిర్వహించిన దుండిగల్ ప్రీమియర్ లీగ్‌ను శంభీపూర్ కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ప్రతిరోజు ఒక గంట సేపు ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: కేంద్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసిందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని బీఎల్‌పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి తగిన నిధులు సాధించడంలో తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ నుంచి నేటికీ లక్షలాది మంది బహుజన శ్రామిక వర్గ ప్రజలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వలసలు పోతున్నారని అన్నారు.

నిరుపేదలకు అండగా విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్

శ్రీనివాసచారి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

దుండిగల్,జనవరి 2: నిరుపేదలకు ఆపదలో ఆపన్నహస్తంలా విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. జీడిమెట్ల ఇండస్ట్రీయల్ ఏరియాలో చిరు ఉద్యోగం చేసుకుంటున్న శ్రీనివాస్ చారి కుటుంబం సూరారం కాలనీలో నివాసం ఉంటుంది. శ్రీనివాస్ చారికి షుగర్ వ్యాధి సోకడంతో రెండు కిడ్నీలు పాడయ్యాయి. మల్లారెడ్డి హాస్పిటల్‌లో నిత్యం డయాలసిస్ చేయించుకుంటున్నారు.అదే సమయంలో అతడి భార్యకు బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టినట్లు తేలింది.దీంతో ఇద్దరూ దిక్కుతోచని పరిస్థితిలో విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ అధ్యక్షుడు .సత్తిబాబును కలిసి తమ సమస్యను తెలిపి,సహాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన సత్తిబాబు ఫౌండేషన్ ప్రతినిధులు చింతకింది నాగరాజు,జంగా తాతాజీ,అప్కాని నరసింహ,చిన్నబాబు దాతలు,ఫౌండేషన్ సభ్యులు సహకారంతో వారికి కావలసిన నిత్యావసర సరుకులు,ఆర్థిక సహాయం కింద రూ.5వేలను ఆదివారం అందజేశారు. సహాయం చేయదలిచిన వారు శ్రీనివాస్ చారి ఫోన్ ణంబర్ 995914173కు ఫోన్ పే, గూగుల్‌పే చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో గణపతి,నిఖిల్,చేతన్ అశ్విన్ పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలి

కార్మికుల పనితీరును పరిశీలిస్తున్న కమినర్ వేంకటేశ్వర్ నాయక్

దుండిగల్,ఫిబ్రవరి 2 : దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆదివారం పరిశీలించారు. ముఖ్యంగా సిబ్బంది హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవడం పరిశీలించారు. అన్ని వార్డుల నందు స్వచ్ఛ ఆటోలను పరిశీలించి, డోర్ టూ డోర్ ఇంటింటికీ వెళ్లి 100 శాతం చెత్త సేకరించాలని సూచించారు. రోడ్డుకిరువైపులా ఉన్న గార్బేజీని, ప్లాస్టిక్‌ను ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ అనేది వాడకుండా ఉండాలని ప్రతిషాప్ వద్ద, హోటల్స్‌లలో ప్లాస్టిక్‌ను నిషేధించాలని, వాటిపైన స్పెషల్ టీముల వేసి జనాలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పారిశుధ్య సిబ్బందికి పీపీ కిట్లు చేతికి బ్లౌజులు, ముఖానికి మాస్క్, కాళ్లకి షూ, రేడియం స్టిక్కర్ జాకెట్లు ధరించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే శానిటేషన్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, సిబ్బంది అందరూ ఉదయం 5గంటల వరకు డ్యూటీలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సాత్విక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రామచందర్, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 2: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బృందావన్ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాండుయాదవ్, రావుల భాస్కర్, కొవ్వకుల బాబు, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై సీపీఐ నిరసన

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి2: కేంద్ర బడ్జెట్‌తో పేదలు, నిరుద్యోగులకు ఉపయోగంలేదని సీపీఐ నేతలు విమర్శించారు. జగద్గిరిగుట్టలో ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ధరలు, రూపాయిక్షీణత, ద్రవ్యోల్బణంపై చర్యలు తీసుకోకుండా ఓట్లకోసం ఉద్యోగులు ఆదాయపన్ను రద్దు అంటున్నారని ఎద్దేవాచేశారు. తెలంగాణకు ఎనిమంది మంది బీజేపీ ఎంపీలున్నా ఏమీ ఒరగలేదన్నారు. మెట్రోకారిడార్, మూసీ, రీజనల్‌రింగురోడ్డు, బయ్యారంఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీ కి నిధులు ఏవని ప్రశ్నించారు. ఉమామహేశ్, హరినాథ్, దుర్గయ్య, సదానంద్, అరవింద్, సహదేవరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవాలు

త్యాగరాజ ఘనరాగ పంచరత్న కీర్తనలను ఆలపిస్తున్న కళాకారులు

కొండాపూర్, ఫిబ్రవరి 2 : శిల్పారామంలో కొనసాగుతున్న త్యాగరాజ ఆరాధన సంగీతోత్సవాల ముగింపు ఆదివారం ఘనంగా సాగాయి. దేశ విదేశాల నుంచి హాజరైన 600లకు పైగా సంగీత కళాకారులు సంప్రదాయ వేదికలో కలిసికట్టుగా త్యాగరాజ స్వామి ఘనరాగ పంచరత్న కీర్తనలని ఆలపించిన తీరు ఆద్యాంతం అలరించింది. అనంతరం హనుమత్సమేత సీతారామలక్ష్మణుల, త్యాగరాజ స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేక సేవ, ప్రసిద్ధ చిత్రకారులు కూచిచేగాత్ర, చిత్ర సమ్మేళనం నిర్వహించారు. ముగింపు వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు.

ముదిరాజ్‌లను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 2 : ముదిరాజ్‌లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ముదిరాజ్ సంఘం నేతలు ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంఘం ప్రతినిధి ఉప్పరి నారాయణ ముదిరాజ్ అని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగినా గత ఎన్నికల్లో తమకు సరైన ప్రాధాన్యత లభించలేదన్నారు. ముదిరాజ్‌లను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. ముదిరాజ్‌ల సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకుచ్చేందుకు గత నెల 18న గన్ పార్కు వద్ద ప్రారంభమైన ముదిరాజ్ చైతన్య బస్సు యాత్ర రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో పర్యటించిందని, సిద్దిపేటలో ముగిసిందన్నారు. ముదిరాజ్‌లను ఇప్పటికైనా బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలని, కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, కోట్ల పుష్పలత, లావణ్య, రేణుక, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పరి నారాయణ ముదిరాజ్ అరుణ్ కుమార్,